www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 4 ఆగస్టు 2023
5
తిరుపతి

ఐఏఎస్ అకాడమీని ప్రారంభిస్తున్న మేయర్

డాక్టర్ గిందిస్ ఐఏఎస్ అకాడమీ ప్రారంభం

ప్రజాశక్తి - క్యాంపస్

గతంలో ఉన్నత హోదాలు కలిగిన ఐఏఎస్ , ఐపిఎస్ కోర్సులు చేయాలంటే వ్యయంతో కూడుకున్న భారంగా ఉండేదని, కానీ నేడు మన స్మార్ట్ సిటీ తిరుపతి మహానగరంలో ఐఏఎస్, ఐపీఎస్‌లు వ్యయ ప్రయాసలు లేకుండా డాక్టర్ గిందిస్ ఐఏఎస్ అకాడమీ అందుబాటులోకి వచ్చిందని నగర పాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష వెల్లడించారు. గురువారం ఎంఆర్ పల్లి కూడలిలోని హరి టవర్స్ నందు మేయర్ డాక్టర్ శిరీష చేతుల మీదుగా డాక్టర్ గిందిస్ ఐఏఎస్ అకాడమీని ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ చిన్నగ్రామంలో ఐఏఎస్ చదువుకోవాలనే ఆశ ఉన్న ప్రతి విద్యార్థీ సుదూర మహా నగరాలకు వెళ్లకుండా నగర పరిధి తిరుపతి సిటీ నందు ఇలాంటి అకాడమీలు రావడం హర్షణీయమన్నారు. (సివిల్ సర్వీసెస్) లకు అర్హత

ఉత్తమ శిక్షణ కేంద్రంగా తిరుపతి: మేయర్

కలిగిన అభ్యర్థులు ఈ అకాడమీ ఇచ్చే శిక్షణను అందిపుచ్చుకుని దేశంలోని ఉన్నత హోదాలను అలంకరించుకోవాలని సూచించారు. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం విసి ఆచార్య డి.భారతి, డబ్ల్యుఎంఏ డివిఓ భాగ్యలక్ష్మి ముఖ్య అతిథులుగా విచ్చేసి మాట్లాడుతూ ఈ అకాడమీ డైరెక్టర్ సురేష్ కుమార్ ఉన్నత చదువులను మన తిరుపతి సమీప ప్రాంత వాసులకు అందుబాటులోకి తీసుకురావడం హర్షనీయమని కొనియాడారు. తిరుపతిలో చదువు వివిధ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులు ఐఏఎస్, ఐపీఎస్, గ్రూప్స్ పరీక్షల పోటీ పరీక్షలకు చదివేందుకు ఉన్నతమైన కేంద్రంగా తోడ్పడుతుందన్నారు. ఈ ప్రారంభోత్సవంలో విద్యా రంగ నిపుణులు ఆచార్య సురేంద్రనాథ్ రెడ్డి, మురళి పాల్గొన్నారు.

ఎస్వీయూ బంద్‌లో భాగంగా విద్యార్థి సంఘాల నిరసనలు

వర్సిటీలో మూడు రోడ్ల ప్రతిపాదన గొడ్డలిపెట్టు

ప్రజాశక్తి - క్యాంపస్

మాస్టర్‌ప్లాన్ రోడ్ల ప్రతిపాదనలో భాగంగా శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం నందు మూడు రోడ్ల ప్రతిపాదనలతో విశ్వవిద్యాలయ భవిష్యత్తుకు గొడ్డలిపెట్టు వంటిదని ఎస్వీయూ విద్యార్థి సంఘ ఐక్యవేదిక నాయకులు వ్యాఖ్యానించారు. గురువారం చేపట్టిన బంద్ విశ్వవిద్యాలయంలో విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్వీయూ విద్యార్థి సంఘాల ఐక్యవేదిక నాయకులు మాధవ, ఆర్.కె.నాయుడు, ఆనందగౌడ్, చిన్న, పొత్తూరి శ్రీకాంత్, అక్కులప్పనాయక్, కొట్టే హేమంత్, మల్లికార్జున, శివశంకర్ నాయక్, మహేంద్ర నాయక్ తదితరులు మాట్లాడుతూ విశ్వవిద్యాలయం ప్రారంభం నాడు 1200 ఎకరాలు విస్తీర్ణం కలిగిన ఈ విద్యాసంస్థ నేడు కేవలం 562 ఎకరాలకు పరిమితమైనదని అయితే వాటిని విద్యా, వైద్య సదుపాయాల

యూనివర్సిటీ బంద్ విజయవంతం

కోసం వినియోగించడాన్ని విద్యార్థి లోకం స్వాగతించిందని అయితే ప్రస్తుతం మాస్టర్ ప్లాన్ రోడ్ల ప్రతిపాదన లతో విశ్వవిద్యాలయ భవిష్యత్తే ప్రశ్నార్థకంగా మారుతోందని ఆవేదన వ్యక్తంచేశారు. విద్యార్థుల ఆవేదనను, మనోభావాలను అర్థం చేసుకోకుండా నగరపాలక సంస్థ అధికారులు, పాలకమండలిసభ్యులు, తాము అనుకున్నది జరిగి తీరాల్సిందే అన్నట్టుగా వింత వాదన చేస్తూ విద్యార్థి సంఘాలను, ఈ ప్రతిపాదనలను వ్యతిరేకించే రాజకీయ పార్టీలపై దుష్ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. విశ్వవిద్యాలయం మధ్యలో రహదారులను వేయడం వలన ఉస్మానియా యూనివర్సిటీ తన అస్థిత్వాన్ని కోల్పోయిందని, ఆంధ్ర విశ్వవిద్యాలయం లో రోజు వారి రోడ్డు ప్రమాదాలను తట్టుకోలేక మూసి వేసారని కళ్లెదురుగా ఇటువంటి ఉదాహరణలు కనిపిస్తున్న యూనివర్సిటీ అధికారులు స్పందించకపోవడం పై విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఉపకులపతి ఛాంబర్ ను దిగ్బంధించారు. ఉపకులపతి స్పందిస్తూ ... తాను ఇప్పటికే ఈ విషయంపై మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దష్టికి తీసుకొని వెళ్ళామని మంత్రి సానుకూలంగా స్పందించారని, ఈ మాస్టర్ ప్లాన్ రోడ్ల కు సంబంధించి పాలకమండలితో కూడా సంప్రదించి విశ్వవిద్యాలయానికి నష్టం వాటిల్లకుండా ముందుకు వెళ్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో వివిధ విద్యార్థి సంఘాల నాయకులు రామ్మోహన్, శేషాద్రి, నాగేంద్ర, వెంకటేష్, బాటసారి,అక్బర్, అశోక్, ఉరుకుందు, పథ్వి, మహేష్,నవీన్, బీసన్న , తిరుమలేష్, చంద్రశేఖర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో శాస్త్రీయతను పెంపొందించాలి

క్యాంపస్ : పాఠశాల, కళాశాలల్లో సనాతన ధర్మ ప్రచారాన్ని ప్రారంభిస్తున్నట్లు దేవాదాయ శాఖ మంత్రి కొట్టుసత్యనారాయణ తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా కమిటీ కమిటీ డిమాండ్ చేస్తుంది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎన్.మాధవ కష్ణ మాట్లాడుతూ కాకినాడ జిల్లా అన్నవరం నుంచి పాఠశాల, కళాశాలలో సనాతన ధర్మ ప్రచారం కార్యక్రమం చేస్తామని మంత్రి కొట్టు సత్యనారాయణ ప్రకటించడం రాజ్యాంగానికి వ్యతిరేకమని అన్నారు. పాఠశాల కళాశాలలో భిన్న మతాలు, భిన్న సంస్కతులకు చెందిన విద్యార్థులు చదువుతూ ఉంటారని వారందరిలో శాస్త్రీయ దక్పథాన్ని, లౌకికవాదాన్ని పెంపొందించాలి కాని మత కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యా ప్రమాణాలు తగ్గిపోయి ఘర్షణ వాతావరణం ఏర్పడుతుందని తెలిపారు. ఇప్పటికే కేంద్రంలో బిజెపి నూతనంగా తీసుకువచ్చిన జాతీయ విద్యా విధానం అమలుతో విద్యారంగంలో మూఢత్వాన్ని విద్యార్థులపై రుద్దుతున్నారని వాపోయారు. మత ప్రచారం నిర్ణయాన్ని తక్షణమే ప్రభుత్వం ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు.

గ్రామ స్వరాజ్య స్థాపనే జగనన్న లక్ష్యం : బియ్యపు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

భారత జాతిపిత మహాత్మాగాంధీ, రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ కలలు కన్న గ్రామ స్వరాజ్య స్థాపనే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'జగనన్న సురక్ష' కార్యక్రమం విజయవంతం అయిన నేపథ్యంలో గురువారం ఆయన శ్రీకాళహస్తి పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో చేయని విధంగా ముఖ్యమంత్రి జగన్ జగనన్న సురక్ష కార్యక్రమం నెల రోజుల పాటు నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమానికి శ్రీకాళహస్తి నియోజకవర్గానికి 96శాతం మార్కులు రాష్ట్ర ప్రభుత్వం వేయడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తి, తొట్టంబేడు, ఏర్పేడు, రేణిగుంట మండలాల్లో 86,228 కుటుంబాలను అధికారులు సర్వే చేశారన్నారు. వివిధ రకాల ధవపత్రాల కోసం 71,491 మంది దరఖాస్తు చేసుకోగా... ఇందులో 68,663 మందికి ధవపత్రాలు అందజేశామన్నారు. తెలుగుదేశం పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తీరుపై ఆయన మండి పడ్డారు. బొజ్జల కుటుంబాన్ని ఖర్జూర వ్యాపారులతో ఆయన పోల్చారు. వీరు నాలుగేళ్లు హైదరాబాదులో ఉండి... ఎన్నికల సమీపిస్తున్న వేళ శ్రీకాళహస్తి ప్రజలను మభ్య పెట్టడానికి ప్రయత్నిస్తున్నారని బియ్యపు మధుసూదనరెడ్డి

విలేకరుల సమావేశంలో ఎంఎల్ఎ బియ్యపు మధుసూదన్‌రెడ్డి

ఆరోపించారు. బొజ్జల సుధీర్ రెడ్డికి అధికారులతో ఎలా మాట్లాడాలో తెలియదన్నారు. ఓ పోలీసు అధికారిని అతడు పరుష పదజాలంతో మాట్లాడటం బాధాకరమన్నారు. వారు కూడా అలాగే మాట్లాడితే బొజ్జల సుధీర్ రెడ్డికి గౌరవం ఉంటుందా అన్నారు. మూడు దశాబ్దాల పాటు శ్రీకాళహస్తి ఏలిన బొజ్జల కుటుంబం ఏం అభివద్ధి చేసిందో చెప్పాలని ఆయన నిలదీశారు. ఈ సమావేశంలో తొట్టంబేడు మండల కన్వీనర్ ఉన్నం వాసునాయుడు, ఎంపీపీ హరిప్రసాద్ రెడ్డి, మాజీ వ్యవసాయ కమిటీ చైర్మన్ వయ్యాల కష్ణారెడ్డి, నాని, మాజీ బోర్డు మెంబర్ చిట్టివేలు జయగోపాల్, కొన్నలి రమేష్, గోరా, కోళ్లూరు హరినాయుడు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం

ప్రజాశక్తి - ఏర్పేడు

మండలంలోని కుక్కలకుంట ఎస్టీ కాలనీలో రామస్వామి అనారోగ్యంతో మరణించారు. రెడ్డి గుంట ఎస్టీ కాలనీలో అనారోగ్యంతో గంగులమ్మ మరణించారు. అదేవిధంగా గుల్ల కండ్రిగ ఎస్టీ కాలనీలో రమణయ్య అనారోగ్యంతో మరణించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు ఏర్పేడు మండల ఇన్చార్జ్ గున్నేరి కిషోర్ రెడ్డి ఆ కుటుంబాలుకి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అదేవిధంగా ఒక్కో కుటుంబానికి 5వేల రూపాయలు చొప్పున 15వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మధు యాదవ్, జయముని, మధుసూదన్ రాజు పాల్గొన్నారు.

'బాబు'కు కుప్పంలోనే దిక్కులేదు : భూమన

తిరుపతి టౌన్ : 'చంద్రబాబుకు కుప్పంలోనే దిక్కులేదని, పులివెందులలో ఎపుడు గెలుస్తావు బాబు' అని ఎంఎల్ఎ భూమన కరుణాకర్‌రెడ్డి ఎద్దేవా చేశారు. పులివెందులలో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ముందు నిలిచే శక్తి ఎవరికీ లేదన్నారు. తిరుపతి 19వ డివిజన్‌లో గురువారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. జగనన్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. చంద్రబాబు సీమద్రోహిగా ముద్రపడ్డారన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ డాక్టర్ శిరీష, కార్పొరేటర్ ఆరణి సంధ్య పాల్గొన్నారు.

'ఆడుదాం.. ఆంధ్ర' లోగో, మస్కట్ డిజైన్‌కు పోటీలు

తిరుపతి టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం అక్టోబరు 2న ప్రారంభించే 'ఆడుదాం ఆంధ్ర' పోటీలకు లోగో, మస్కట్ డిజైన్ కోసం పోటీలు నిర్వహి స్తున్నట్లు సిఈఓ డాక్టర్ వి. మురళి కష్ణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలో పాల్గొనే అభ్యర్థులు ఈనెల 7వ తేది లోపు స్పోర్ట్స్ డాట్ ఏపీ డాట్ ఇన్‌కు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. పోటీలో ఎంపికైన విజేతలకు మొదటి బహుమతిగా రూ.50 వేలు, రెండో బహుమతిగా రూ.30 వేలు, మూడవ బహుమతిగా రూ.20 వేలు ఇవ్వను న్నట్లు ఆయన తెలిపారు.

నేడు డయల్ యువర్ ఈవో

తిరుమల : డయల్ యువర్ ఈవో కార్యక్రమం ఉదయం 9 నుండి 10 గంటల వరకు తిరుమల అన్నమయ్య భవనంలో జరగనుంది. ఈ కార్యక్రమంలో భక్తులు తమ సందేహాలను, సూచనలను టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డికి ఫోన్ ద్వారా నేరుగా మాట్లాడి తెలపవచ్చు. ఇందుకు భక్తులు సంప్రదించవలసిన నెంబరు 0877-2263261.

7,8 తేదీల్లో వీఆర్ఏల నిరసనను జయప్రదం చేయండి

కెవిబిపురం : గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలపై ఈనెల 7, 8 తేదీల్లో కలెక్టర్ కార్యాలయం ఎదుట జరిగే ధర్నాలో పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా నాయకులు జనార్ధన్ పిలుపునిచ్చారు. గురువారం కెవిబిపురం తహశీల్దార్ కార్యాలయం వద్ద విఆర్ఎలు నిరసన తెలిపారు. ఈ సమావేశంలో విఆర్ఎల సంఘం మండల అధ్యక్షులు బాలకృష్ణయ్య, కార్యదర్శి వెంకటేష్, సభ్యులు నాగూర్ వెంకటయ్య, కె.వెంకటయ్య, రంజిత్‌తో పాటు అంకయ్య, పొన్నుస్వామి పాల్గొన్నారు.

వీఆర్ఏల నిరసన

శ్రీనివాస సేతు పెండింగ్ పనులు పూర్తి చేయండి : కమిషనర్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

శ్రీనివాస సేతు నిర్మాణంలో పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఐఏఎస్ అధికారులను ఆదేశించారు. ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని ఓవర్ బ్రిడ్జి పైన జరుగుతున్న శ్రీనివాస సేతు నిర్మాణ పనులను గురువారం నగరపాలక సంస్థ ఇంజినీరింగ్ అధికారులు, అప్కాన్స్, ఏఈకాం ప్రతినిధులతో కలిసి కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇక మూడు సెగ్మెంట్లను అమర్చితే శ్రీనివాస సేతు తుది దశ పనులు పూర్తి అవుతాయన్నారు. ఈ సెగ్మెంట్లను ఏర్పాటు చేసే లోపు పెండింగ్ లో ఉన్న పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనులు జరిగే సమయంలో అన్ని జాగ్రత్తలు తప్పక పాటించాలన్నారు. తనపల్లి కూడలి వద్ద ఉన్న కాస్టింగ్ యార్డ్ ను కమిషనర్ పరిశీలించారు. త్వరగా మరో సెగ్మెంట్ ను సిద్ధం చేసి, శ్రీనివాస సేతు పై అమర్చే పనులు పూర్తి చేయాలన్నారు. దీంతో పాటు స్మార్ట్ స్ట్రీట్ పనులు, రోడ్డు కు ఇరువైపులా డ్రైనేజీ కాలువల నిర్మాణ పనులు, సుందరీకరణ పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనులు వీలైనంత త్వరగా పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలన్నారు. కమిషనర్ వెంట మునిసిపల్ ఇంజినీర్ చంద్రశేఖర్, ఏఈకాం ప్రతినిధి బాలాజీ, ఆఫ్కాన్ ప్రతినిధి రంగస్వామి తదితరులు ఉన్నారు.

కుస్తీ పోటీల్లో 31 పతకాలు కైవసం చేసుకున్న బాలికలు

క్యాంపస్ : అనకాపల్లి రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియంలో రాష్ట్రస్థాయిలో జరిగిన గ్రాప్లింగ్ కుస్తీ పోటీలలో శ్రీ పద్మావతి బాలికల జూనియర్ కళాశాల నుంచి 33 మంది విద్యార్థినులు అండర్ - 15 క్యాడెట్స్ విభాగం పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచి 12 బంగారు పతకాలు, 12 రజితం, 7 కాంస్య పతకాలను సాధించారు. ఎన్. సుప్రియ, వై ధరణి, బి.మేఘన, ఈ భూమిక, వై. సౌమ్య, జి అంజలి, వికె సుజిత, వి.గంగానీలావతి, కె. మధులత, డి. సాయి, సి. మేఘన వీరందరూ బంగారు పతకాలు సాధించి జాతీయస్థాయికి ఎంపికయ్యారు. వీరందరినీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి. భువనేశ్వరి ఉదయం ప్రార్థన సమయంలో విద్యార్థినులందరి సమక్షంలో అభినందించి, వారందరిలో క్రీడాస్ఫూర్తిని ఇనుమడింపజేశారు. కళాశాలకు ఇలాంటి పతకాలు మరెన్నో తీసుకువచ్చి టిటిడి యాజమాన్యం ఇస్తున్నటువంటి అవకాశాలను అందిపుచ్చుకొని టిటిడి విద్యాసంస్థలకు రాష్ట్ర, జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు. వీరికి శిక్షణ ఇచ్చిన కళాశాల ఫిజికల్ డైరెక్టర్ సాయి సుమతిని ప్రిన్సిపాల్, అధ్యాపకులంతా అభినందించారు.

బాలిక శవంతో రోడ్డుపై ఆందోళన

ప్రజాశక్తి - పిచ్చా టూరు

పిచ్చాటూరు మండలం కీళ్లపూడి గ్రామంలో బుధవారం ఆత్మహత్యకు పాల్పడి తిరుపతి రుయా హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మృతి చెందిన వివాహిత ఐదు నెలల గర్భవతి అయిన బాలిక మృతదేహాన్ని పుత్తూరు- ఉత్తుకోట రహదారిపై ఉంచి గురువారం బంధువులు ఆందోళన నిర్వహించారు. భర్తను అరెస్టు చేసి చట్టపర్యమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వాహనాలు భారీగా నిలిచిపోయాయి. మృతురాలి భర్తను అరెస్టు చేస్తేనే శవాన్ని తీస్తామని బంధువులు పోలీసులతో వాగ్వివాదానికి దిగారు. భారీగా వాహనాలు నిలిచిపోవడంతో బంధువులకు నచ్చజెప్పి ఆందోళనను పోలీసులు విరమింపజేశారు. మృతురాలి భర్త, అత్తమామలు ఇంటికి బీగాలు వేసి పరారీలో ఉన్నారు.

మెడికల్ హబ్‌గా తిరుపతి : టిటిడి చైర్మన్

ప్రజాశక్తి - తిరుపతి సిటి

మెడికల్ హబ్‌గా తిరుపతి అభివృద్ధి చెందుతుందని టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి అన్నారు. స్విమ్స్‌లో రూ.1.95 కోట్లతో నిర్మించిన రోగుల సహాయకుల వసతి భవనం, బాలమందిర్‌లో అదనపు హాస్టల్ బ్లాక్‌లను టిటిడి చైర్మన్, ఈవో ఎవి ధర్మారెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వైవి సుబ్బారెడ్డి మీడియాతో మాట్లాడారు. టిటిడి ఆధ్వర్యంలో స్విమ్స్, బర్డ్, పద్మావతి చిన్నపిల్లల హృదయాలయం పేదలకు విశేష వైద్యసేవలు అందిస్తుందని చెప్పారు. టాటా క్యాన్సర్ ఆస్పత్రి, అరవింద కంటి ఆస్పత్రిని తిరుపతికి తీసుకురావడానికి టిటిడి తనవంతు సహకారం అందించిందన్నారు. రాబోయే రోజుల్లో స్విమ్స్‌లో శ్రీ బాలాజి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆంకాలజీ, శ్రీ పద్మావతి చిన్నపిల్లల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణం వేగంగా జరుగుతున్నాయని ఆయన తెలిపారు. తిరుపతి నగరం నడిబొడ్డున పేదలకు అనేక వ్యాధులకు సంబంధించి కార్పొరేట్ ఆసుపత్రుల కంటే మిన్నగా ఉచితంగా వైద్యసేవలు అందిస్తున్నట్టు ఆయన చెప్పారు.

ఎస్వీ బాల మందిర్ అదనపు హాస్టల్ బ్లాక్ ప్రారంభం

అంతకుముందు రూ.10.75 కోట్లతో నిర్మించిన ఎస్వీ బాల మందిర్ అదనపు హాస్టల్ బ్లాక్ భవనాన్ని చైర్మన్ వైవి.సుబ్బారెడ్డి ఈవో శ్రీ ధర్మారెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మీడియతో మాట్లాడుతూ తల్లిదండ్రులు లేని పిల్లలను చేరదీసి వారిని బాగా చదివించి ప్రయోజకులను చేయడానికి 1943లో ఎస్వీ అనాథ శరణాలయాన్ని టీటీడీ ప్రారంభించిందన్నారు. 1961లో అప్పటి ప్రధానిజవహర్‌లాల్ నెహ్రూ, ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి ఎస్వీ అనాథ శరణాలయాన్ని సందర్శించి ఎస్వీ బాలమందిర్‌గా పేరు మార్చారని చెప్పారు. అనంతరం బాలమందిర్ నిర్వహణ కోసం టీటీడీ ప్రత్యేకంగా ట్రస్టు ప్రారంభించిందన్నారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చి ఇక్కడ చదువుకున్న పిల్లలు నేడు మంచి స్థానాల్లో ఉన్నారని, 1వ తరగతి నుండి డిగ్రీ వరకు 500 మంది విద్యార్థులు ఇక్కడ వసతి పొందుతూ చదువుకుంటున్నారని చెప్పారు. వీరికి చదువు తో పాటు చక్కటి వసతి, భోజన సదుపాయాలు టీటీడీ కల్పిస్తోందని, బాలమందిర్‌లో చదువుకుని పిజి, ఇంజినీరింగ్, ఎంబిఏ, ఎంసిఏ లాంటి కోర్సులు చదువుతున్న విద్యార్థులకు ఫీజులు చెల్లించడం జరుగుతోందని వివరించారు. 5 ఫ్లోర్లతో ఈ కొత్త హాస్టల్ బ్లాక్ నిర్మించామని, విద్యార్థులు చదువుకోవడానికి, భోజనం చేయడానికి ప్రత్యేకంగా హాళ్లు ఉన్నాయని చెప్పారు.

ఈ కార్యక్రమాల్లో జెఈవో సదా భార్గవి, చీఫ్ ఇంజినీర్ నాగేశ్వరరావు, ఎస్ఇ ఎలక్ట్రికల్ వెంకటేశ్వర్లు, స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్, డిఈవో భాస్కర్‌రెడ్డి, శ్వేత డైరెక్టర్ ప్రశాంతి, విజివో మనోహర్, బాలమందిర్ ఎఈవో అమ్ములు పాల్గొన్నారు.

జేకేసీ నిర్వీర్యం..!

- నెలంతా పనిచేస్తే రూ.4వేలే
- పలు కళాశాలల్లో మెంటర్స్ ఇంటికి
- ఇకపై ఎన్ఆర్‌సిలో మాత్రమే సేవలు
- రోడ్డున పడుతున్న మెంటర్స్ కుటుంబాలు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

జవహర్ నాలెడ్జి సెంటర్ (జేకేసీ).. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ డిగ్రీ కలాశాలల్లోని విద్యార్థులకు ఉపాధి అవకాశాలను పెంపొందించే లక్ష్యంతో 2005లో జేకేసీని ప్రారంభించారు. దీనిద్వారా విద్యార్థులకు కమ్యూనికేషన్ స్కిల్స్, కంప్యూటర్ పరిజ్ఞానం, భాషా సంబంధితమైన స్కిల్స్‌పై శిక్షణ ఇస్తారు. ఉద్యోగ సాధన కోసం కావాల్సిన అన్ని రకాలైన శిక్షణ ఇవ్వడానికి కళాశాలలో ఇంగ్లీష్ మెంటర్, కంప్యూటర్, అర్థమెటిక్, రీజనింగ్ లాంటి వాటిపై శిక్షణ ఇవ్వడానికి మెంటర్లను నియమించారు. వీరు జేకేసీ తరపున విద్యార్థులకు శిక్షణ ఇస్తారు. ఉద్యోగాన్వేషణే కాకుండా నాలెడ్జిపరంగా చేరదలచుకున్న వారికి సైతం జేకేసీ మెంటర్స్ మూడు నెలల కాల వ్యవధిలో శిక్షణ ఇస్తారు.

శిక్షణ ఇవ్వడానికి జేకేసీ మెంటర్

జేకేసీకి చైర్మన్‌గా ప్రిన్సిపాల్, కోఆర్డినేటర్, గెస్ట్ ఇంగ్లీష్ మెంటర్ ఉంటారు. చిత్తూరు జిల్లాలో మొత్తం 17 డిగ్రీ కళాశాలలు ఉండగా అందులో ఐదు కళాశాలల్లో మాత్రం ఫుల్‌టైం మెంటర్లు ఉన్నారు. మిగతా వాటిలో పార్ట్‌టైం గెస్ట్ మెంటర్లు విద్యార్థులకు శిక్షణ ఇస్తారు. జెకెసి మెంటర్స్ కళాశాల అధ్యాపకులతో సమానమైన విధులను నిర్వహించాల్సి ఉంటుంది. వెనుకబడిన తరగతుల విద్యార్థులకు ఉద్యోగ సంబంధ పరమైన విజ్ఞానాన్ని అందించడం, సాంకేతిక పరమైన కంప్యూటర్, ఉద్యోగ ఇంటర్వ్యూపై మెళకువలపై శికణ ఇవ్వడం, శిక్షణ పూర్తి చేసిన విద్యార్థులకు పలు కంపెనీల హెచ్‌ఆర్ లతో మాట్లాడి, జాబ్ డ్రైవ్ లు నిర్వహించి ఉద్యోగావకాశాలను కల్పించడం, కళాశాల ప్రిన్సిపాల్, ఉన్నతాధికారులకు కావాల్సిన ఆన్ లైన్ సేవలను అందించడం వంటి పలు విధులు నిర్వహిస్తారు.

నెలంతా పనిచేస్తే రూ. 4 వేలే

గెస్ట్ మెంటర్‌గా పనిచేసే వారికి గౌరవవేతనం ద్వారా నెలకు రూ 4 వేలు ఇస్తున్నారు. అయితే భవిష్యత్తులో గెస్ట్ మెంటర్లు, ఫుల్ టైం మెంటర్ లుగా గుర్తించిన వారికి 6 నెలల క్రితం నెలకు రూ.25 వేలు ఇస్తున్నారు. 5 కళాశాలల్లో తప్ప మిగితా కళాశాలలో గెస్ట్ మెంటర్ల నెలకు 4 వేలు లెక్కన పనిచేస్తున్నారు. వారి జీవన శైలి అధ్వాన్నంగా ఉంది. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 వరకు కళాశాలలో ఉండి, అన్ని పనులను చేయాల్సిందే. విద్యార్థులకు ఉద్యోగ సాధన కోసం శిక్షణ ఇవ్వడం, కళాశాలకు వచ్చే మెయిల్స్‌ను చెక్ చేయడం, సంబంధిత సమాచారాన్ని సీసీఈకి పంపడం, కళాశాలలో మరేదైన ఇతర కంప్యూటర్ సంబంధింత పనులు చేయడం ఉంటుంది. ఈ ఏడాది కళాశాల ప్రారంభించి 4 మాసాలు అవుతున్నా ఇస్తున్న రూ.4 వేలు సైతం బడ్జెట్‌లో కేటాయించలేదు. జేకేసీని పూర్తిగా నిర్వీర్యం చేయడానికి ప్రభుత్వం కంకణం కట్టకుందని, అయితే గత 5 సంవత్సరాలుగా ఇదే వత్తిలో ఉంటున్న మెంటర్స్ కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని జేకేసీ మెంటర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సిఐఈఎల్ కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి - వరదయ్యపాలెం

ప్రముఖ సిఐఈఎల్ టాలెంట్ సొల్యూషన్స్ ప్రొవైడర్, సిఐఈఎల్ గ్రూప్ నూతన కార్యాలయాన్ని గురువారం శ్రీ సిటీ పరిధిలో ఘనంగా ప్రారంభించారు. ఈ సంద్భంగా సిఐఈఎల్ గ్రూప్ చైర్‌పర్సన్ పాండియరాజన్ మాట్లాడుతూ సీఐఈఎల్ దేశవ్యాప్తంగా 47 లొకేషన్లలో 77 పైగా కార్యాలయాలు ఉన్నాయని, ఇప్పుడు శ్రీ సిటీ పరిధిలో కొత్త కార్యాలయాన్ని ప్రారంభించి శ్రీ సిటీలో ఉన్న పరిశ్రమలకు సంబంధించి ఎప్పటికప్పుడు అభివద్ధి చెందుతున్న మార్కెట్ డిమాండ్ల యొక్క డైనమిక్ ల్యాండ్ స్కేప్ , కొత్త టెక్నాలజీల స్థిరమైన ఆవిర్భావం మధ్య హెచ్ఆర్ సొల్యూషన్స్‌లో ఒక అనివార్యమైన పాత్రను పోషిస్తామన్నారు. నేషనల్ అప్రెంటిస్ ప్రమోషన్ స్కీమ్ లైసెన్స్ ద్వారా అర్హత, ప్రతిభ ఉన్న యువతి యువకులకు పూర్తి ఉద్యోగ భద్రతతో పరిశ్రమలకు పంపుతామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐఇఎల్ సీఈవో ఆదిత్య నారాయణ మిశ్రా, ఏపీ క్లయింట్ పార్ట్నర్ హరికష్ణ, సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీసిటీని సందర్శించిన యూఎస్ కాన్సుల్ జనరల్

ప్రజాశక్తి -వరదయ్యపాలెం

యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా కాన్సుల్ జనరల్ (ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిశా) జెన్నిఫర్ లార్సన్ గురువారం శ్రీసిటీని సందర్శించారు. శ్రీసిటీ చైర్మన్ శ్రీనిరాజు, శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి ఆమెకు సాదర స్వాగతం పలికారు. వైస్ కాన్సుల్ జనరల్ అఖిల్ బెరీ, ఆర్థిక వ్యవహారాల నిపుణుడు సిబా ప్రసాద్ త్రిపాఠి, యూఎస్ ఫారిన్ కమర్షియల్ సర్వీస్ కమర్షియల్ అడ్వైజర్ సునీల్ కుమార్ తదితరులు కాన్సుల్ జనరల్ తో పాటు విచ్చేశారు. ఇక్కడి మౌళిక సదుపాయాలు, ప్రత్యేకతలు, పారిశ్రామిక అభివద్ధి గురించి వివరించిన రవీంద్ర సన్నారెడ్డి, విభిన్న రంగాలలో పెట్టుబడి అవకాశాల కోసం అన్వేషిస్తున్న కంపెనీలకు శ్రీసిటీ అత్యంత విలువైన పెట్టుబడి గమ్యస్థానంగా మారిందని పేర్కొన్నారు. పెప్సికో, క్యాడ్‌బరీస్, కోల్‌గేట్ పామోలివ్, విఆర్వీ చార్ట్ ఇండస్ట్రీస్, బాల్

కార్పొరేషన్, కెల్లాగ్స్ వంటి ప్రధాన బ్రాండ్‌లతో సహా పదకొండు అమెరికన్ కంపెనీలు శ్రీసిటీలో తమ పరిశ్రమలు ఏర్పాటు చేశాయని తెలిపారు. శ్రీసిటీలో అమెరికన్ కంపెనీలు మంచి వద్ధి సాధించడం పట్ల సంతోషం వెలిబుచ్చిన ఆమె, యూఎస్-ఇండియా సంబంధాలను పెంపొందించడానికి శ్రీసిటీ లాంటి వ్యాపార కేంద్రాల కషి ప్రశంసనీయమన్నారు. మేక్ ఇన్ ఇండియాలో అమెరికన్ కంపెనీల పాత్రకు ఇది చక్కని ఉదాహరణగా అభివర్ణించారు.

జగనన్న సురక్షతో సమస్యల పరిష్కారం

ప్రజాశక్తి-గూడూరు టౌన్ : ప్రజా సమస్యల పరిష్కారానికి గత నెలరోజులుగా నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంతో వేలాదిమంది సమస్యలు పరిష్కరించడం జరిగిందని ఎమ్మెల్యే వరప్రసాద్ రావు, స్వచ్ఛాంధ్ర సంస్థ చైర్ పర్సన్ పొణకా దేవసేనమ్మ పేర్కొన్నారు. గూడూరు పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో గురువారం సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు మాట్లాడుతూ నెలరోజుల్లో నియోజకవర్గంలో 69,805 మందికి ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఎంసీ చైర్మన్ యమునమ్మ, వైస్ చైర్మన్ గోవర్ధన్, ఎంపీపీ గురవయ్య, నాయకులు బత్తిని విజయకుమార్, బొమ్మిడి శ్రీనివాసులు, రమేష్, అజీజ్ ఖాన్, వినీష్, శ్రీనివాసులురెడ్డి, మనుబోలు కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

వెంకటగిరి: రాష్ట్రంలో ప్రతిపక్షం లేకుండా చేద్దామని రాష్ట్ర కమ్యూనిటీ డెవలప్‌మెంట్ బోర్డ్ చైర్మన్, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త రామ్‌కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం స్థానిక నేదురుమల్లి నివాసంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పదవులు, మర్యాదలు పక్కనపెట్టి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పని చేయాలని సూచించారు. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి కోట్ల కుటుంబాలకు 11 రకాల ధ్రువీకరణ పత్రాలను అందించారన్నారు.వైస్ చైర్మన్ చాతరాసి బాలయ్య, వైసీపీ పట్టణాధ్యక్షుడు ఢిల్లీ బాబు, తిరుపతి పార్లమెంటరీ ఎస్సీసెల్ చిట్టేటి హరికష్ణ, మహిళా అధ్యక్షురాలు రాధమ్మ, వహీదా, 2వ వార్డు కౌన్సిలర్ పేనేటి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

నాయుడుపేట: జగనన్న సురక్ష కార్యక్రమం సూళ్లూరుపేట నియోజకవర్గంలో విజయవంతమైందని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. గురువారం నాయుడుపేట పట్టణంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో జగనన్న సురక్ష విజయంపై సమావేశమయ్యారు. ముఖ్యమంత్రి ఎన్నికల హామీలను 98 శాతం పూర్తి చేశారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఆశీర్వదించి మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. మండల వైసీపీ కన్వీనర్ తంబిరెడ్డి సుబ్రహ్మణ్యంరెడ్డి, ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి, ఏఎంసీ చైర్మన్ జనార్ధన్ రెడ్డి, మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ కరీం భాయి చెంచయ్య, మాజీ ఎన్డీసీసీబీ డైరెక్టర్ మాధవరెడ్డి, వైసీపీ నాయకులు రాజారెడ్డి, వెంకటకష్ణారెడ్డి, కౌన్సిలర్లు రవి, నాగార్జున, చదలవాడ కుమార్, చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

సిమెంట్ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ

ప్రజాశక్తి-గూడూరు టౌన్: గత 75 ఏళ్లగా జరగని అభివృద్ధి వైసీపీ హయాంలోనే జరిగిందని ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు అన్నారు. గురువారం గూడూరు పట్టణంలోని శ్రామిక్ నగర్‌లో ఆయన పర్యటించారు. పది లక్షలతో సీసీ రోడ్డు, డ్రైనేజీ కాలువ పనులకు భూమిపూజ చేశారు. కార్యక్రమంలో పురపాలక కమిషనర్ వెంకటేశ్వర్లు, నాయకులు శ్రీనివాసులు, జోగి శివకుమార్, భవాని, కాంట్రాక్టర్ సుమన్ తదితరులు పాల్గొన్నారు.

దారా రవికి పరామర్శ

ప్రజాశక్తి-నాయుడుపేట: నాయుడుపేట మున్సిపాలిటీ 24వ వార్డు కౌన్సిలర్ దారా రవిని టీఎమ్ఆర్ గ్రూప్ అఫ్ కంపెనీస్ అధినేత తంబిరెడ్డి మోహన్‌రెడ్డి పరామర్శించారు. దారా రవి సోదరుడు శ్రీనివాసులు ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న ఆయన గురువారం సాయంత్రం నాయుడుపేట ఎల్ ఏ సాగరంలోని దారా.రవి నివాసానికి వెళ్లి ఆయనను పరమర్శించారు. ఏఎంసీ మాజీ డైరెక్టర్ నాగిరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, వైసీపీ నాయకులు రాహుల్ ఉన్నారు.

తొరూరులో 'భవిష్యత్తుకు గ్యారంటీ'

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: తెలుగుదేశం పార్టీ నగరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గాలి భాను ప్రకాష్ ఆదేశాల మేరకు తొరూరు పంచాయతీలోని ఆనంబట్టు. వేపగుంట పంచాయతీలలో 'భవిష్యత్తుకు గ్యారంటీ' మహాశక్తి కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో పుత్తూరు రూరల్ అధ్యక్షులు రవికుమార్, ప్రధాన కార్యదర్శి బాలాజీ, సహకారంతో చిత్తూరు పార్లమెంట్ తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి లక్ష్మీ ప్రసన్న, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నాగరత్న, నియోజకవర్గ ఉపాధ్యక్షురాలు సుజాత, మండల అధ్యక్షురాళ్లు కవిత, గుణ భూషణమ్మ తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ మానవ మృగాలను ఉరితీయాలి

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: మణిపూర్‌లో మహిళలను నగ్నంగా ఊరేగించిన మానవ మృగాలను ఉరితీయాలని ఏఐవైఎఫ్, ఏఐటియుసి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పుత్తూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు కార్వేటినగరం సర్కిల్‌లో మానవహారం చేపట్టారు. ఏఐఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షుడు మహేష్, ప్రభుత్వ బాలికల పాఠశాల, జూనియర్ కళాశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

శ్రీసుబ్రహ్మణ్యస్వామి విగ్రహ ఏర్పాటుకు విరాళం

ప్రజాశక్తి-పాకాల: ఊట్లవారిపల్లి సమీపంలోని ఆనందగిరిపై వెలిసిన శ్రీవల్లి దేవసేన శ్రీ సుబ్రహ్మణ్యస్వామి విగ్రహ ఏర్పాటుకు రూ.51,116 లను బొల్లినేని యుగంధర్ చౌదరి, వాణి దంపతులు గురువారం విరాళం అందించారు. ఆలయ ఛైర్మన్ పట్టాభిరెడ్డి, కేశవులు రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, ఈవో మునిశేఖర్ రెడ్డి,అర్చకులు కష్ణమూర్తి శర్మ, జూనియర్ అసిస్టెంట్ ప్రకాష్, సిబ్బంది మణి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మంగమ్మ అంత్యక్రియల్లో బొల్లినేని

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి రూరల్: ఎగువవీధి పంచాయతీలో నివాసం ఉంటున్న మాదాసి మంగమ్మ అనారోగ్య కారణంతో గురువారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న రాచగున్నేరి పంచాయతీ మాజీ సర్పంచ్ బొల్లినేని జగన్నాథం నాయుడు మంగమ్మ భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. జగ్గరాజుపల్లి రమేష్, రమణయ్యనాయుడు పాల్గొన్నారు.

సెక్యులరిజంను కాలరాస్తున్నారు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): భారతదేశంలో సెక్యులరిజం రాజ్యాంగం ఉన్న దేశంలో పదవుల్లో ఉన్న ప్రధాన నాయ కులు మత విశ్వాసాలను రెచ్చగొట్టే విధంగా ప్రవర్తిస్తు న్నారని ఏపీ హేతువాద సంఘం అధ్యక్షులు నార్నే వెంకటసుబ్బయ్య అన్నారు. గురువారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శాస్త్ర, సాంకేతిక రంగాలలో భారతదేశం ప్రపంచ స్థాయి గుర్తింపు పొందుతున్నా దేశానికి ప్రధానమంత్రిగా ఉన్న మోడీ నూతన పార్లమెంటు భవన ప్రారంభంలో పూజలు జరిపించే వారి కాళ్లపై పడ్డారని, సీఎం జగన్ విశాఖలో ఓ కార్యక్రమంలో టెంకాయలు కొట్టి పూజలు చేశారని ఆధునిక కాలంలో ఇలాంటి పనులు సెక్యులరిజాన్ని కాలరాయడమే అన్నారు. మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలలో మూఢనమ్మకాల నిర్మూలన చట్టం అమలులో ఉందని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనూ ఈ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కమిషనర్ మోహన్ రెడ్డి, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

'టాలెంట్ ఆర్ట్ హబ్‌గా తీసుకొస్తా'

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతిని టాలెంట్ ఆర్ట్ హబ్ గా గుర్తించడానికి రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తే సూక్ష్మ కళలపై ఉచిత తర్ఫీదును ఇస్తానని.. తిరుమలకు చెందిన సూక్ష్మ కళల కళాకారుడు పల్లి చిరంజీవి అన్నారు. గురువారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో తాను బియ్యపు గింజపై జాతీయ నాయకుల బొమ్మలను వేసినందుకుగాను బెంగళూరులోని ఏషియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ అవార్డును ప్రదానం చేశారన్నారు. ఇటీవల 132 అడుగుల అంబేద్కర్ చిత్రాన్ని తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో కాఫీ పౌడర్‌తో వేశానన్నారు. ప్రభుత్వం సహకార అందించి సూక్ష్మ కళల చిత్రాలను అందరికీ నేర్పించడం కోసం ఏర్పాటు చేసిన శ్రీ వేంకటేశ్వర ఆర్ట్స్ సొసైటీకి తగిన భూమిని కేటాయించి ఆర్థిక సహకారాన్ని అందిస్తే సూక్ష్మ చిత్రాల కళలను భవిష్యత్ తరాలకు నేర్పించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఆగస్టు 15న 77 అడుగుల పొడవు క్లాత్‌పై 100 మంది జాతీయ నాయకుల బొమ్మలను కలంకారి కళలతో గీసి పోలీస్ ఫరేడ్ గ్రౌండ్ లో ప్రదర్శించడానికి కృషి చేస్తున్నానన్నారు. కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర ఆర్ట్ సొసైటీ గౌరవ అధ్యక్షులు ప్రసాద్, కార్యదర్శి మురగారెడ్డి, రేవంత్, మోహన్, భరత్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

వేడుకగా మహాలక్ష్మి మహాయాగం

తిరుపతి టౌన్ : ఝులారియా పీఠం, రాజస్థాన్, జగద్గురు రామానుజాచార్య ఝ్రులియపీఠాధిపతి 1008 స్వామీజీ ఘన్‌షాయామాచార్యజీ మహారాజ్ తిరుపతి నగరంలోని రామానుజ సర్కిల్లో ఉన్న రామానుజ చార్యుల వారి విగ్రహానికి గురువందన కార్యక్రమాన్ని నిర్వహించారు. రామ తులసి కళ్యాణ మండపం ప్రాంగణం నుంచి ఘనంగా శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామిని అశేష భక్తజనుల కోలాహలం నడుమ అనేక రకములైన మంగళ వాయిద్యాలతో భక్త బందం యొక్క అద్భుతమైన నాట్యంతో శోభాయాత్ర ఘనంగా జరిగింది. 225 కళశాలతో మహిళలు పాదయాత్ర తోపాటు 225 మంది వేద పండితుల వేద ఉచ్చారణలతో శోభాయాత్ర శ్రీ కన్వెన్షన్ హాల్ కు చేరుకుంది. అంతకుముందు పీఠాధిపతి ఆశీస్సులతో జ్వాలా ప్రజ్వలన కార్యక్రమం తర్వాత 225 మంది జంటలతో మహాలక్ష్మి విష్ణు సహస్రనామ యజ్ఞాలను నిర్వహించారు.

7న ఎస్వీఎంసీలో ఇంటర్వ్యూలు

తిరుపతి సిటీ : ఎస్వి మెడికల్ కాలేజీలో సీనియర్ రెసిడెంట్ వైద్యుల ఖాళీల భర్తీకి ఈనెల 7వ తేదీన వాక్ ఇన్ ఇంటర్వ్యూలను నిర్వహించనున్నట్లు వైద్య విద్య సంచాలకులు, ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రశేఖరన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్ వి వైద్య కళాశాలలో 10 గంటలు నుండి సాయంత్రం 5గంటల వరకు అభ్యర్థులకు ఎస్ వి వైద్య కళాశాల ప్రిన్సిపాల్ కార్యాలయం నందు వాక్ ఇన్ ఇంటర్వ్యూలు జరగనున్నాయి. వివరాలకు 9246991845 ఫోన్ నంబర్ను సంప్రదించాలని కోరారు.

స్వచ్ఛతకు ఓటు వేయండి

తిరుపతి టౌన్ : స్వచ్ఛ సర్వేక్షన్ 2023లో భాగంగా దేశవ్యాప్తంగా జరిగే స్వచ్ఛత పోటీలలో ఓటు వేసి తిరుపతి నగరాన్ని మొదటి స్థానంలో నిలపాలని నగరపాలక సంస్థ కమిషనర్ హరిత నగరప్రజలకు పిలుపునిచ్చారు. దేశ వ్యాప్తంగా నిర్వహించే స్వచ్ఛత పోటీలలో తిరుపతి నగరం ప్రతి సంవత్సరం పాల్గొంటున్నదని తెలిపారు. . గత మూడు సంవత్సరాలలో తిరుపతి నగరం అత్యుత్తమ ర్యాంక్ లు మీ అందరి భాగస్వామ్యం, సహకారంతో సాధించామన్నారు. ఈ సంవత్సరం కుడా జరిగే స్వచ్ఛ సర్వేక్షన్ 2023 పోటీలలో తిరుపతి నగరంను అగ్రస్థానంలో నిలబెట్టెందుకు పౌరులందరు ఓటింగ్ చేయాలన్నారు.

అంబేద్కర్ భవన నిర్మాణానికి కృషి

ప్రజాశక్తి-వెంకటగిరి: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన నిర్మాణానికి బాధ్యతగా కషి చేస్తానని.. కొంత సమయం ఇవ్వాలని కమిటీ సభ్యులతో గురువారం వెంకటగిరి నియోజకవర్గ కన్వీనర్ నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి అన్నారు. కమ్యూనిటీ భవనం నిర్మాణానికి ఎంపీ మద్దెల గురుమూర్తి ఎంపీ నిధుల నుంచి నిర్మాణానికి రూ.15 లక్షలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జై భీమ్ యువజన అసోసియేషన్ కమిటీ సభ్యులు జోరేపల్లి వెంకటయ్య, ధనంజయ, సురేష్, వెంకటాద్రి, తదితరులు ఉన్నారు.

ఎస్వీయూపై జరుగుతోంది పైశాచిక దాడే

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : విద్యారంగంలో అత్యున్నత ప్రమాణాలు పాటిస్తూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం పై మూడు రహదారుల నిర్మాణం పేరుతో వైసిపి చేస్తున్నది .న్నం చేయాలనుకుంటున్న అధికార వైసిపి నాయకుల మానసిక ఆరోగ్య స్థితిని పరీక్షించాలని ఉమేష్ ప్రభుత్వానికి సూచించారు. ఒక్కో రాయి పేర్చు కుంటూ, ప్రమాణాల పరంగా ఉన్నత శిఖరాలకు చేరుకున్న ఎస్వీయూ అస్తిత్వాన్ని పూర్తిగా నాశనం చేసేలా, పరిశోధనలకు ఉపయోగపడేందుకు ఎంతో శ్రమతో కూడ బెట్టిన విశ్వవిద్యాలయ పరిధిలో గల ఎన్నో విలువైన వక్ష జాతులను అంతమొందించడానికి తిరుపతి పురపాలక కార్పొరేషన్ నడుం బిగించడం అత్యంత బాధ్యతా రాహిత్యమని ఉమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతో ప్రాముఖ్యత కలిగిన శేషాచల అడవులకు అనుసంధానమై ఉన్న ఎస్వీయూ ప్రాంగ ణంలో చొరబడాలనుకుంటున్న వైసీపీ దోపిడీ ఆలోచనలను అడ్డుకొని, వర్సిటీని కాపాడాలని రాష్ట్ర గవర్నరు విన్నవిస్తున్నట్లు తెలిపారు. రవి, బుజ్జి, షేక్ జిలానీ,నారాయణ, ఖాదర్ బాషా, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సంపూర్ణ పోషకాహారంతో తల్లీబిడ్డ క్షేమం

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: సంపూర్ణ పోషకాహారంతో తల్లీబిడ్డ క్షేమమని.. ముఖ్యమంత్రి అందిస్తున్న సంపూర్ణ పోషకాహారాన్ని గర్భిణులు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ మునివేలు అన్నారు. గురువారం పుత్తూరు మండలంలోని గేటు పుత్తూరు, ఉత్తరపు కండ్రిగ, కృష్ణసముద్రం గ్రామాల్లో సంపూర్ణ పోషకాహార కిట్లను అందించారు. సీడీపీవో పద్మజ, తహశీల్దారు పరమేశ్వరస్వామి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

పుత్తూరు టౌన్ : పరమేశ్వర మంగళంలోని కేకేసీ హోమియోపతి కళాశాల ఛైర్మన్ కుప్పయ్యశెట్టి, వైస్ ఛైర్మన్ నరసింహారావు ఆధ్వర్యంలో గురువారం పుత్తూరులోని కార్వేటినగరం రోడ్డులో తల్లిపాల అవగాహన ర్యాలీ చేపట్టారు. తిరుపతి సిటీ: ఎస్వీఎంసీ, ప్రభుత్వ ప్రసతి వైద్యశాలలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు గురువారం నిర్వహించారు. తల్లిపాల ప్రాముఖ్యతపై వివరించారు. ప్రిన్సిపల్ డాక్టర్ చంద్రశేఖరన్, రుయా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జి.రవి ప్రభు, ప్రసూతి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పార్ధసారధిరెడ్డి మాట్లాడారు.

బుచ్చినాయుడు కండ్రిగ: పుట్టిన బిడ్డకు తల్లిపాలే శ్రేష్ఠమని.. తల్లులు తప్పనిసరిగా బిడ్డలకు పాలు తాగించాలని పల్లమాల సర్పంచ్ జొన్నల రవణమ్మ తెలిపారు. గురువారం పల్లమాల గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో ప్రజా ప్రగతి ట్రస్ట్, ఐసిడిఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. రేణిగుంట: తలీబిడ్డ ఆరోగ్యంగా ఉండాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని తూకివాకం ఎంపీటీసీ ఆనందరావు, ఉప సర్పంచ్ శ్రీనివాసులు తెలిపారు. గురువారం రేణిగుంట మండలం తూకివాకం పంచాయతీ ఎర్రమరెడ్డి పాలెంలో వైయస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను పంపిణీ చేశారు. అలాగే విప్పమాను పట్టెడ సర్పంచ్ లక్ష్మీపతి రెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో పౌష్టికాహారం అందించారు.

సేంద్రియ ఆహారాన్ని పండిద్దాం..!

ప్రజాశక్తి-క్యాంపస్: గో ఆధారిత ప్రకతి వ్యవసాయ ఉత్పత్తులను రోజూ ఆహారంగా తీసుకోవడంతో ఆరోగ్యం లభిస్తుందని పలువురు వక్తలు పేర్కొన్నారు. గురువారం నుంచి తిరుపతిలో ప్రారంభమైన రాయలసీమ ఆర్గానిక్ మేళాను పురస్కరించుకొని తిరుపతి తిలక్ రోడ్ లోని శ్రీదేవి కాంప్లెక్స్ నుంచి అందరికీ ఆరోగ్యం.. ఆరోగ్య పరుగు.. అమత ఆహారం అనే నినాదాలతో ఆరోగ్య పరుగు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గో ఆధారిత ప్రకతి వ్యవసాయదారుల వ్యవస్థాపకులు కుమారస్వామి ర్యాలీ ప్రారంభించి మాట్లాడారు. దేశవ్యాప్తంగా నేడు ఆర్గానిక్ ఉత్పత్తులకు డిమాండ్ పెరిగిందని తెలిపారు. ఇస్కాన్ గ్రౌండ్లో ఆరోగ్య పరుగు ముగింపు కార్యక్రమంలో రైతు సాధికార సంస్థ జిల్లా అధికారి మునిరత్నం మాట్లాడారు. తిరుపతి రోటరీ క్లబ్ అధ్యక్షులు రాజ్ కుమార్, కార్యదర్శి రవికుమార్, ప్రకృతి వ్యవసాయ నిపుణులు గంగాధరం, తిరుపతి టెర్రస్ గార్డెన్స్ కోర్ కమిటీ సభ్యులు టీవీ మనోహర్‌కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మహిళా వర్సిటీలో పవర్ స్టేషన్‌కు శంకుస్థాపన



ప్రజాశక్తి-క్యాంపస్: శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో 315 కేవీఏ సబ్ స్టేషన్, 320 కెవిఎ జనరేటర్ కు సంబంధించిన రూ.1.45 కోట్లతో గురువారం పవర్ స్టేషన్‌కు శంకుస్థాపన ఉపకులపతి ఆచార్య డి. భారతి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని ఇంజనీరింగ్ కళాశాలకు మహిళ హాస్టళ్లకు సంబంధించి కరెంటు జనరేట్ చేసేందుకు ఈ పవర్ సబ్ స్టేషన్ లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ సబ్ స్టేషన్ల నిర్మాణం ఐదు, ఆరు నెలల పూర్తి స్థాయిలో పవర్ జనరేట్ చేసేందుకు సప్లై చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో కుల సజీవులు ఆచార్య ఎన్. రజిని, ఆచార్య సుజాత, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఇంచార్జ్ ఎంవి శ్రీనివాసులు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎంసి కష్ణారెడ్డి, టీబీఐ డైరెక్టర్ డాక్టర్ సూర్యకుమార్, ఇంజనీరింగ్ విభాగం సిబ్బంది, వివిధ కళాశాలల డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

నేడే మన్యం రాజు సినిమా ప్రదర్శన

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): గంజాయి వినియోగంతో జీవితంలో ఏమి కోల్పోతామో అనే అంశంపై రూపొందించిన చిన్న తరహా చిత్రమే మన్యం రాజు అని, శుక్రవారం తిరుపతిలో ఈ చిత్ర ప్రదర్శన ప్రారంభమవుతుందని చిత్ర దర్శకులు సోమసుందరం తెలిపారు. గురువారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తీసుకొచ్చినా గంజాయి సమాజంలో తన ఉనికిని చాటుతూనే ఉందని, గంజాయి వినియోగంతో కుటుంబాలు ఎంతగా నష్టపోతాయో మన్యం రాజు సినిమాలో చక్కగా వివరించామన్నారు. చిత్రం సహ నిర్మాత భీమాస్ అశోక్, కథానాయకుడు జీవన్‌రెడ్డి, కొరియోగ్రాఫర్ పవన్, మురళి ప్రసాద్ పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికే కమిటీలు

ప్రజాశక్తి-తిరుచానూరు: చంద్రగిరి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి గురువారం బ్రాహ్మణపట్టులో పర్యటించారు. ఆత్మీయ సమావేశం నిర్వహించి పార్టీని మరింత బలోపేతం చేయడానికి కమిటీలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సంక్షేమ పథకాలతో ప్రతి పంచాయతీకి రూ.2 కోట్లు అవసరమైన నిధులు అందిస్తున్నామన్నారు. అలాగే ప్రతి ఇంటికి రూ.లక్ష సాయం అందుతుందన్నారు. ప్రజల్లోకి కార్యక్రమాలను తీసుకెళ్లడమే కమిటీల ప్రధాన లక్ష్యమని తెలిపారు. సర్పంచ్ రామచంద్రారెడ్డి, పరాశరేశ్వరస్వామి ఆలయ ఛైర్మన్ శ్రీధర్ రెడ్డి, ఎంపీటీసీ నరేష్, ముండ్లపూడి సర్పంచ్ సురేష్‌రెడ్డి, పాడిపేట సర్పంచ్ ధనమునిరెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ తిరుమలయ్య, బ్రాహ్మణపట్టు డివిజన్ నాయకులు హేమంత్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

రైలుకింద పడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి-బాలాయపల్లి: రైలు కింద పడి వ్యక్తి మృతిచెందిన సంఘటన బుధవారం రాత్రి వెందోడు రైల్వేస్టేషన్ సమీపంలో జరిగింది. స్థానికుల కథనం మేరకు.. గొట్టికాడు గ్రామానికి చెందిన చిట్టేటి లక్ష్మీనరసయ్య(45) అనే మతి స్థిమితం లేని వ్యక్తి భార్య ఊరికి వెళ్లి ఉండడంతో జయంపు గ్రామంలోని తన కూతురు వద్దకు వెళుతుండగా ప్రమాదవశాత్తు రైలు కింద పడి మృతి చెందాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గూడూరుకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తలకోనలో యువకుడి ...

ప్రజాశక్తి-యర్రావారిపాలెం: ప్రముఖ పర్యాటక పుణ్యక్షేత్రమైన శ్రీ తలకోన ఆలయ సమీపంలోని ఓ ప్రైవేటు హోటల్‌లో మద్యం సేవించి ప్రమాదవశాత్తు బుధవారం అర్ధరాత్రి మిద్ది పైనుంచి కిందపడి శ్రీనివాసులు (30) మృతి చెందాడు. స్థానికుల కథనం మేరకు... తిరుపతి తాటితోపుకు చెందిన శ్రీనివాసులు తన స్నేహితులతో కలిసి బుధవారం సాయంత్రం తలకోనలోని ఓ ప్రైవేటు హోటల్‌లో రూమ్ అద్దెకు తీసుకొని రాత్రి బస చేశాడు. తన స్నేహితులతో కలిసి అతిగా మద్యం తాగి అర్ధరాత్రి రెండంతస్తుల పైనుంచి ప్రమాదవశాత్తు కింద పడ్డాడు. తీవ్ర గాయాలు కావడంతో అర్ధరాత్రి తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు.

54 క్వింటాళ్ల బియ్యం స్వాధీనం

తిరుపతి టౌన్ : విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి జి.విజయ్‌కుమార్, అసిస్టెంట్ రిజిస్ట్రార్, సివిల్ సప్లై అధికారి డి.సురేంద్ర సిబ్బందితో కలిసి మూకుమ్మడిగా జరిపిన దాడుల్లో 54.70 క్వింటాళ్లు అక్రమంగా నిల్వ ఉంచిన బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. చింతలచేను సమీపంలో శ్రావణ్‌కుమార్ ఇంటి సమీపంలో ఈ బియ్యాన్ని నిల్వ ఉంచారు. వాటి విలువ లక్షా 94వేల 920 రూపాయలు ఉంటుంది. ఇందుకు సంబంధించి నిందితుడు రైల్వేకాలనీకి చెందిన అద్దంకి కిశోర్‌కుమార్‌పై నిత్యావసర సరుకుల చట్టం 1955 ప్రకారం ఈస్టు పోలీసు స్టేషన్‌లో క్రిమినల్ కేసు నమోదు చేశారు. సదరు బియ్యాన్ని ఎంఎల్ఎస్ పాయింట్ వద్ద భద్రపరిచారు.

సత్యవేడులో 'గడప గడపకు మన ప్రభుత్వం'

సత్యవేడు: రాష్ట్రంలో సంక్షేమం.. అభివృద్ధి ముఖ్యమంత్రికి రెండు కళ్లని.. సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. గురువారం సత్యవేడు పట్టణంలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎంపీడీవో చంద్రశేఖర్, జడ్పిటిసి విజయలక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి, మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి, సురుటుపల్లి ఆలయ ఛైర్మన్ బాలాజీ రెడ్డి, సచివాలయ మండల కన్వీనర్ సోమశేఖర్ తదితరులు హాజరయ్యారు.

మాస్టర్ ప్లాన్ టీడీపీదే..!

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతి సమగ్రాభివృద్ధికి భూమన కరుణాకర్ రెడ్డి, నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ భూమన అభినయ రెడ్డి ఎంతో దూర దృష్టితో మాస్టర్ ప్లాన్ రోడ్లు వేస్తుంటే.. గతంలో మాస్టర్ ప్లాను రూపొందించింది టిడిపియే అయినా ప్రస్తుతం ఎస్వీయూలో మాస్టర్ ప్లాన్ రోడ్ల నిర్మాణాన్ని అడ్డుకొంటున్నారని తిరుపతి టౌన్ బ్యాంక్ ఛైర్మన్ కేతం జయచంద్రారెడ్డి అన్నారు. గురువారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2019లో టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడే ఈ మాస్టర్ ప్లాన్ రోడ్ల నిర్మాణం కోసం జీఓ 112ను విడుదల చేశారని, దీనిపై 2440 అభ్యంతరాలు, 114 సలహాలు వచ్చాయన్నారు. ఏ ఎమ్మెల్యే ఆలోచించని విధంగా తిరుపతి అభివద్ధికి ఎమ్మెల్యేగా భూమన కరుణాకర్ రెడ్డి కార్యచరణతో అభివద్ధి కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. అభివద్ధిని ఓర్వలేని ప్రతిపక్షం ఎత్తులకు ఎత్తులు వేస్తూ అడుగడుగునా అభివద్ధికి అవరోధాలు సష్టిస్తున్నారన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మునిరామిరెడ్డి, అమర్నాథ్, దొడ్డారెడ్డి మురళి రెడ్డి, మురళి యాదవ్, నరేష్ రెడ్డి పాల్గొన్నారు.

టీడీపీతోనే రాష్ట్ర ప్రజలకు భవిష్యత్తు

ప్రజాశక్తి-ఓజిలి: టిడిపితోనే రాష్ట్ర ప్రజలకు భవిష్యత్తు ఉంటుందని టిడిపి మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. మండల పరిధిలోని కురుగొండ గ్రామంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని అనుబోలు.రవీందర్ రెడ్డి , చింతల సరోజినమ్మ ఆధ్వర్యంలో గురువారం చైతన్య రథ యాత్ర నిర్వహించారు. టిడిపి అధ్యక్షుడు జి.విజయ్ కుమార్ నాయుడు, ఉపాధ్యక్షుడు శ్రీనివాసులురెడ్డి, ప్రధాన కార్యదర్శి నిరంజన్, పవిత్ర రెడ్డి, ప్రసన్నమ్మ ,వరప్రసాద్ నాయుడు, వెంకటసుబ్బయ్య, షేక్ ఖలీల్, కార్తీక్ రాజు, కిషోర్‌రాజు, పురుషోత్తంరాజు , సుబ్రహ్మణ్యంరాజు , గెడి శ్రీనివాసులురెడ్డి, కోటి పాల్గొన్నారు.

In the Court of The Additional Senior Civil Judge of Tirupati
I.A.No. 321/2022
O.S.No.42/2011
A.P.Sujatha ...Petitioner/Plaintiff
V/s
P.Jayachandra ...Respondent/Defendant
NOTICE TO RESPONDENT
Pothula Jayachandra S/o P.Gurunadham
D.No.11-63, NGO Colony, Puttur
పై నంబరు కేసులో పిటిషనరు మనవు దాఖలు చేసి వుంటున్నారు. ఇందులోని ప్రతివాదికి నోటీసు నిమిత్తం సదరు కేసును **14.08.2023**వ తేదికి వాయిదా వేసి ఉంటున్నారు. సదరు కేసులోని ప్రతివాది ఆ దినం పై కోర్టులో ఉదయం 10.30 గంటలకు నేరుగానైనా హాజరు అయి ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకోవలసినది లేని యెడల సదరు మనవును పరోక్షముగా తీర్మానించబడును.
వాయిదా తేది. **14.08.2023**
జి.తిరుమల రెడ్డి
ఎల్.ఎస్.ఆర్.హిమబిందు
కె.మురళి
పిటీషనర్ న్యాయవాదులు

In the Court of The Additional Senior Civil Judge of Tirupati
I.A.No. 320/2022
O.S.No.42/2011
A.P.Sujatha ...Petitioner/Plaintiff
V/s
P.Jayachandra ...Respondent/Defendant
NOTICE TO RESPONDENT
Pothula Jayachandra S/o P.Gurunadham
D.No.11-63, NGO Colony, Puttur
పై నంబరు కేసులో పిటిషనరు మనవు దాఖలు చేసి వుంటున్నారు. ఇందులోని ప్రతివాదికి నోటీసు నిమిత్తం సదరు కేసును **14.08.2023**వ తేదికి వాయిదా వేసి ఉంటున్నారు. సదరు కేసులోని ప్రతివాది ఆ దినం పై కోర్టులో ఉదయం 10.30 గంటలకు నేరుగానైనా హాజరు అయి ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకోవలసినది లేని యెడల సదరు మనవును పరోక్షముగా తీర్మానించబడును.
వాయిదా తేది. **14.08.2023**
జి.తిరుమల రెడ్డి
ఎల్.ఎస్.ఆర్.హిమబిందు
కె.మురళి
పిటీషనర్ న్యాయవాదులు